
## మ్యాన్ రైడింగ్ సిస్టం, ఎకో పార్క్ లను ప్రారంభించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



2 లో..

సూర్య
www.suryaa.com
గురువారం 06, జూన్ 2024




# పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతుల పాట్లు

- రైతు వేదిక ముందు రైతులు ధర్నా
- విత్తనాల కోసం రైతులు పడిగాపులు
- రైతు వేదికలు చుట్టూ ప్రదక్షిణలు
- ప్రభుత్వ తీరు పట్ల రైతుల ఆగ్రహం




2 లో..



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** వర్షాకాలం సాగుకోసం రైతులు సన్నద్ధమవుతున్నారు. జనుము, జీలుగు, పిల్లి పెసర, విత్తనాల కోసం అన్నదాతలు రైతు వేదికలు, సొసైటీ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. డిమాండ్కు తగినట్లుగా నిల్వలు లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు మాత్రం పచ్చిరొట్ట విత్తనాల కొరత లేదని రైతులకు సకాలంలో విత్తనాలు అందిస్తామంటున్నారు. బుధవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు పచ్చి రొట్ట విత్తనాలు కోసం రైతులు బారులు తీరారు. రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రైతువేదిక ముందు ధర్నాకు దిగారు.

## నీట్ లో మెరిసిన అక్క- తమ్ముళ్లు..

-చిన్నారులను అభినందించిన పలువురు...



2 లో..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలో విద్యా కుసుమలు విరబూసాయి, కష్టపడితే ఫలితం రాక తప్పదని చిన్నారులు నిరూపించారు. నీట్ లో మండల కేంద్రంలోని అక్క తమ్ముళ్లకు లభించిన ర్యాంకులే ఇందుకు నిదర్శనంగా నిలిచాయి. వైద్య విద్య ప్రవేశం కోసం జాతీయస్థాయిలో నీట్ పరీక్షలు నిర్వహించగా మంగళవారం ఫలితాలు విడుదల చేశారు.

## ఎమిలీ పాఠశాలలో ఉచిత విద్య కై దరఖాస్తు చేసుకోండి

- పరిమిత సీట్లు మాత్రమే దరఖాస్తులు
-దరఖాస్తుకు చివరి తేదీ జూన్ 15
-ఎంపిక ప్రక్రియ,పరీక్ష నిర్వహణ
- కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్.



2 లో..

# నైతిక విజయం ఇండి కూటమిదే

- ప్రభావం చూపిన రాహుల్ భారత్ జోడో యాత్రలు
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

2 లో..

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) -** అందరి అంచనాలను తల్లకిందులు చేస్తూ దేశవ్యాప్తంగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 స్థానాలు కైవసం చేసుకుని సత్తా చాటింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇన్ని స్థానాలు కైవసం చేసుకోవడం వెనుక రాహుల్‌గాంధీ కృషి ఎంతో ఉందని, దేశవ్యాప్త యాత్రలతో రాహుల్ గాంధీ ప్రజలతో మమేకం కావడం వల్లే కాంగ్రెస్ పార్టీకి సీట్లు పెరిగాయని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు.



# పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతుల పాట్లు



అక్కడే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రైతులందరికీ విత్తనాలను తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో పచ్చిరొట్ట విత్తనాలు కోసం అన్నదాతలు గానుగపాడు సహకార సంఘం సొసైటీ కేంద్రం చుట్టు తిరుగుతున్నారు. జీలుగు, జనుము, పిల్లి పెసర, విత్తనాల కోసం పడిగాపులు గాస్తున్నారు. చంద్రుగొండ, రావికంపాడు, గానుగపాడు, క్లస్టర్స్ పరిధిలో 38 గ్రామాలు ఉన్నాయి. వీరికి సుమారు 500 క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేయగా 220 క్వింటాళ్ల విత్తనాలు మాత్రమే వచ్చాయి. ప్రభుత్వం ఈ విత్తనాలపై రాయితీ అందిస్తుంటడంతో కొనుగోలు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. కానీ డిమాండ్ తగ్గట్లుగా నిల్వలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వానాకాలం పంటలు సాగుచేసే ముందు పచ్చిరొట్ట పంటలు సాగు చేసి భూమిలో కలియదున్నతే పంటకు, భూమికి కావాల్సిన పోషకాలు అందుతాయి. గతంలో దీనిపై రైతుల్లో పెద్దగా అవగాహన ఉండేది కాదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పచ్చిరొట్ట సాగుపై వ్యవసాయ శాఖ సైతం విస్తృతంగా ప్రచారం చేసింది. దీంతో ఎక్కువమంది జీలుగు, జనుము, పిల్లి పెసర, సాగుపై ఆసక్తి చూపుతున్నారు. గత ఏడాదితో పోల్చితే ఈసారి వానలు మే నెలలోనే ప్రారంభమయ్యాయి. రైతులు ముందస్తుగా సాగుకు సన్నద్ధమవుతున్నారు. దీంతో పచ్చిరొట్ట విత్తనాలకు డిమాండ్ ఏర్పడింది. జనుము కంటే జీనుగు, పిల్లి పెసర, వేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. కానీ కేవలం జిలుగులు మాత్రమే అందుబాటులో ఉండటం. అవి కూడా సరిపడా లేకపోవడంతో రైతులు చేసేదేమీ లేక ఆ విత్తనాల కోసమే పరుగులు తీస్తున్నారు. అధికారులు మాత్రం విత్తనాలకు ఎలాంటి కొరత లేదని చెబుతున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఈసారి వానలు ముందు రావడంతో పంటలు సాగు కోసం ఏర్పాట్లు చేసుకున్నాం. కానీ వ్యవసాయ కేటంద్రాలలో విత్తనాలు లేక ఇబ్బందిపడుతున్నాం. జనుము, జీలుగు, పిల్లి పెసర, విత్తనాల కోసం రోజూ రైతు వేదిక చుట్టూ తిరుగుతున్నాము. అధికారులు ఎవరూ పట్టించుకోవట్లేదు. వెంటనే విత్తనాలు అందుబాటులోకి తెచ్చి మమ్మల్ని ఆదుకోవాలని కొరుక్కుంటున్నారు.

**–అగ్రికల్చర్ ఏవో జి వినయ్ ని సూర్య రిపోర్టర్ వివరణ కోరగా..**



రైతులకు కావాల్సిన పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వచ్చిన విత్తనాలను ల్యాబ్ కి పంపించడం జరిగింది. మొక్క ఎదుగుదల తేమశాతం గుర్తించిన వెంటనే రైతులందరికీ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుంది. మండల వ్యాప్తంగా 500 క్వింటాలు ఆర్డర్ పెట్టడం జరిగింది. ప్రస్తుతానికి 222 క్వింటాల విత్తనాలు సొసైటీకి చేరుకున్నాయని. త్వరలోనే మిగిలిన విత్తనాలను తెప్పించి రైతులందరికీ అందజేస్తాం. రైతులు ఎవరు అధైర్యపడవద్దని రైతులందరికీ పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తామని చెప్పారు.

## నైతిక విజయం ఇండి కూటమిదే

రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రలు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఖ్యాతిని పెంచాయని, 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా చేసిన భారత్ జోడో, భారత్ న్యాయ్ యాత్రల్లో రాజ్యాంగ పరిరక్షణ, అణగారిన వర్గాల ప్రజాస్వామిక హక్కుల రక్షణ, ఓబీసీ రిజర్వేషన్లపై దృష్టి కేంద్రీకరించి ఆ మూడు అంశాలను క్షేత్రస్థాయిలో వివరించి ప్రజలు ఆలోచించేలా చేయడం వల్లే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ విజయావకాశాలు పెరిగాయన్నారు. రాహుల్‌గాంధీ చేసిన యాత్ర ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణకు, ప్రతిపక్ష ఇండి కూటమిలో చేరిన విభిన్న రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకురావడానికి దోహదపడిందని, 2019 సార్వత్రిక ఎన్నికల్లో 52 స్థానాలు మాత్రమే కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ, నేడు 99 స్థానాలు దక్కించుకుందని, 2014లో 44, 2019లో 52 స్థానాలు మాత్రమే ఉన్న కాంగ్రెస్‌కు సుమారు వంద స్థానాలు రావడం వెనక రాహుల్‌గాంధీ పాత్ర కీలకమన్నారు. 2022 – 2023లో రాహుల్‌గాంధీ చేసిన యాత్ర వల్ల కాంగ్రెస్ పునరుజ్జీవనం వైపు సాగుతుందన్న నమ్మకం ప్రజలకు కలిగిందని, రాహుల్ యాత్ర సాగే దారి పొడవునా లక్షలాది మంది ప్రజలు తమ సంఘీభావాన్ని తెలిపేందుకు తరలివచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల్లో మనోధైర్యాన్ని, పార్టీ–ప్రజల మధ్య అనుబంధాన్ని పునరుద్ధరించిందని అదే సమయంలో 2 జోడో యాత్రలు ఇండియా కూటమిలోని పార్టీల మధ్య ఐక్యతను కూడా పెంచాయన్నారు. దీనికి ఉదాహరణ గా ఉత్తరప్రదేశ్ ఫలితాలను చూడాలన్నారు. యాత్రలో ఇచ్చిన హామీలు నిరుద్యోగంపై రాహుల్ సంధించిన ప్రశ్నలు కూడా ప్రజల్లోకి బలంగా దూసుకెళ్లాయని, రాయ్ బరేలీలో పోటీలో చేయాలని తీసుకున్న నిర్ణయం కూడా ఉత్తర్?ప్రదేశ్?లో ఇండియా కూటమికు మంచి ఫలితాలు రావడానికి కారణమైందన్నారు.మోదీ ప్రభుత్వ వైఫల్యాలను లక్ష్యంగా చేసుకొని దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేసిన దూకుడు ప్రచారం అందరిలో ఆలోచన రేకెత్తించిందన్నారు. 2019లో కాంగ్రెస్ పరాజయం తర్వాత నైతిక భాద్యతగా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన రాహుల్ గాంధీ ప్రతిష్ఠను దిగజార్చేందుకు బీజేపీ వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, అయినా ఏమి సాధించలేకపోయారని రాహుల్ పై వ్యతిరేకత పెంచేందుకు బీజేపీ చేసిన ప్రతి ప్రయత్నం ఆయన శక్తిని పెంచిందన్నారు.

## మ్యాన్ రైడింగ్ సిస్టం, ఎకో పార్క్ లను ప్రారంభించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని పద్మావతిఖని మైన్‌లో మ్యాన్ రైడింగ్ సిస్టం , జికేఓసి లోని ఎకో పార్క్ లను సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం బుధవారం ప్రారంభించారు. అనంతరం జీకే ఓసి లోని వేస్ట్ డంప్ ఏరియాలో 2000 మొక్కలను నాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థను నష్టాలలోనికి వెళ్ళినప్పుడు సింగరేణి కార్మికులు నష్టాలనుండి రావడానికి ఎంతగానో కృషి చేశారని అదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరంకు నిర్దేశించిన 70 లక్షల మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలన్నారు. అలాగే సంస్థ లో అధికారులు, ఉద్యోగులు అంటూ తేడా లేకుండా అందరూ స్నేహపూరితగా అందరూ మనకు ఈ ఆర్థిక సంవత్సరంనకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని తెలియజేశారు. గతంలో పద్మావతిఖనిలో మ్యాన్ రైటింగ్ సిస్టం అందుబాటులో లేక ఉద్యోగులు ఇబ్బందులకు పడుతున్నారని అందుకోసం దాదాపు రూ 9 కోట్ల వ్యయంతో మ్యాన్ రైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా పద్మావతి ఖని మైన్ కు నిర్దేశించినా ఉత్పత్తి లక్ష్యాన్ని రక్షణతో సాధించాలన్నారు. అనంతరం బట్టర్ ఫ్లై పార్క్ హనీ బీ, బర్డ్స్ వ్యూ, బుద్ధ ఫౌంటెన్ లను ప్రారంభించడం జరిగింది అనంతరం హరితహారం లో భాగంగా మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈ , ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్) అండ్ (పా) ఎన్.వి.కే శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, జిఎం (సీపీపీ) ఏ. రవికుమార్, జిఎం (ఎన్విరాన్మెంట్) జేవిఎల్. గణపతి, జిఎం (సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం (యూజీ) మైన్స్ రఘురాం రెడ్డి, పర్సనల్ మేనేజర్ బి. శివకేశవరావు, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎం.వి.నరసింహారావు, అధికారులు సిహెచ్.రామకృష్ణ, కే.హనాసమలత, బి రవీందర్, ఎం.శ్రీ రమేష్, పాలడుగు శ్రీనివాస్, మురళి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ కొత్తగూడెం ఏరియా వీ.మల్లికార్జున్ రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎండి రజాక్, ఇతర అధికారులు ఉద్యోగులు యూనియన్ ప్రతినిధులు , పాల్గొన్నారు.



## నీట్ లో మెరిసిన అక్క- తమ్ముళ్లు..

ఫలితాల్లో భాగంగా అన్నపురెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బోడా పద్మ- శ్రీకృష్ణ దంపతుల కుమార్తె హిమ వర్షిణి, కుమారుడు లక్ష్మణ్ సాహిత్ అద్భుత ప్రతిభ కనబరిచారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించి మండల ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమాడింపజేశారు. హిమ వర్షిణి 488/720, ఆల్ ఇండియా ర్యాంక్ 227132, ఆల్ ఇండియా ఎస్టి క్యాడర్ ర్యాంక్ 3432 సాధించింది. లక్ష్మణ్ సాహిత్ 675/720, ఆల్ ఇండియా ర్యాంక్ 11507, ఆలిండియా ఎస్టీ క్యాడర్ ర్యాంక్ 42 సాధించడంలో దేశంలోని ఎస్టీ క్యాడర్లో 42వ వాడుగా గుర్తింపు రావడంతో రాష్ట్ర స్థాయిలో కాకుండా జాతీయ స్థాయిలోనే ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీలోనే సీటు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకే కుటుంబంలో నుంచి ఇద్దరు చిన్నారులు నీట్ పరీక్షల్లో ప్రతిభ కనబరచడంతో బుధవారం గ్రామంలోని పెద్దలు, నాయకులు, యూత్ చిన్నారులను అభినందించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ఎమిలీ పాఠశాలలో ఉచిత విద్య కై దరఖాస్తు చేసుకోండి....

మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) – ఎమిలీ లో ఉచిత విద్యకై దరఖాస్తు చేసుకోమని పరిమిత సీట్లు మాత్రమే ఉంటాయని మండలంలోని తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడు నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందజేస్తున్నమని వితంతువు,ఒంటరి మహిళ, పురుషుడు,ఎవరి సంరక్షణలో అయినా పిల్లలు పెరుగుతున్నట్లయితే మండలంలో ఎక్కడి నుంచైనా మా పాఠశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులన్నిటిని పరిశీలించిన పిదప అందరికీ పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామని అన్నారు.ఎంపికైన విద్యార్థులు 1వ తరగతి నుండి 7 వతరగతి వరకు ఉచితంగా విద్యను అందిస్తామని అన్నారు. ఎంపిక అయిన వారు కేవలం పుస్తకాలు,యూనిఫామ్ మాత్రమే బయట తీసుకోవాలని, విద్యను మాత్రం పూర్తిగా ఉచితంగా అందిస్తామని, చదువు కొరకు ఎటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు.కాబట్టి ఈనెల 15వ తేదీ లోపు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని పరీక్ష నిర్వహణ తేదీ గురించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఫోన్లో సమాచారం అందిస్తామని అన్నారు. దరఖాస్తులు అశ్వాపురంలోని రాజేందర్ మీసేవ లో దొరుకుతాయని,వివరాలకు 99124 67858, 9182202087 నెంబర్లను సంప్రదించాలని అన్నారు.

## టేకులపల్లి లో విత్తనాలు దుకాణాలు తనిఖీ.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని విత్తన దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు తనిఖీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ బుధవారం తెలిపారు. తనిఖీలో విత్తన కంపెనీ లైసెన్సులు ,రైతు వారి రిజిస్టర్లో బిల్ బుక్స్ తనిఖీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు జిలుగు విత్తనాలు రైతులకు అందేది ,లేనిది సరిచూచుట కొరకు విత్తన రిజిస్టర్ ను వెరిఫై చేయడం జరిగినదన్నారు.రైతులకు జిలుగు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ తనిఖీలలో టెక్నికల్ ఏ డి ఏ జి లాల్సింగ్ లు పి రమేష్ , మాలోత్ ప్రవీణ్ , పిఎసిఎస్ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణం కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత ఎఫ్. డి.ఓ.

మణుగూరు,సూర్య( మేజర్ న్యూస్)– ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మణుగూరు అర్బన్ పార్కులో సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సయ్యద్ మక్సర్ మొహిద్దిన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని, విద్యావంతులు మేధావులు ప్రతి ఒక్కరికి వివరించాలని పర్యావరణం పరిరక్షించకపోతే మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎఫ్ఆర్ఓ ద్వాల్యా సబ్ డివిజన్ పరిధిలో అటవీ శాఖ బీట్ ,సెక్షన్, అధికారులతో పాటు డి ఆర్ ఓ, ఎఫ్ ఆర్ వో లు , పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారులు అలసత్వం వీడాలి

**– అంబేద్కర్ నగర్ లో విద్యుత్ స్తంభాలు లైట్లు ఏర్పాటు చేయాలి**
**– అంబేద్కర్ కాలనీవాసులు నిరసన**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని అంబేద్కర్ నగర్ పై విద్యుత్ శాఖ అధికారుల అలసత్వం విడాలని అంబేద్కర్ నగర్ వాసులు డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ నగర్ లో ఎన్నో ఏళ్లుగా వీధి దీపాలు, స్తంభాలు, లేక అవస్థలు పడుతున్నారని. అయినా కూడా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు నిరసనకు దిగారు. అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులకు మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా మిరియాల మోహన్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ లో ఇళ్లపై నుంచి 11 కెవి విద్యుత్ వైర్లు తొలగించాలని గ్రామస్తులు దశల వారి పోరాటాలు నిర్వహించడం ద్వారా 11 కెవి విద్యుత్ వైర్లను స్తంభాలను తీసివేయడం జరిగింది. ఆ స్థానంలో కొత్త కరెంటు స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేయలేదన్నారు. అలాగే గ్రామపంచాయతీ ద్వారా రూ 87 వేలు విద్యుత్ శాఖ అధికారులకు డిపాజిట్ చేసిన కూడా ఇంతవరకు వాటిని ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో రాత్రిపూట విద్యుత్ లైట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. విష సర్పాలు, తేళ్లు, సంచరిస్తున్నాయని వీటి వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. అసలే వచ్చేది వర్షాకాలం కాబట్టి అధికారులు వెంటనే కలగజేసుకొని అంబేద్కర్ నగర్ లో స్తంభాలు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దసలవారీగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహిమాన్, రాయి రాజా, కాక, టి నరేష్, కుక్కమూడి లక్ష్మీనారాయణ, కునమ్మ, యశోద, పున్నం, పెంబుల సాంబ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్).**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం, నర్సాపురం, అబ్బుగూడెం, మర్రిగూడెం, పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ గ్రామాల్లో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని అమృత సరోవర్ ట్యాంక్ క్లినిక్, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీవో నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి జరిగే నష్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అబ్బుగూడెంలో ఎంపీడీవో, పెద్దిరెడ్డిగూడెంలో ఎంపీఓ సబ్నా, ఎర్రగుంట పీహెచ్సీలో వైద్యురాలు ప్రియాంక, అంగన్వాడి కేంద్రాల్లో సూపర్వైజర్లు గంగాజలం, అరుణ మొక్కలు నాటారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఏపిఓ ప్రమీల, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు,పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )– పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి, మేజిస్ట్రేట్లు, పీపీలు,పోలీస్ అధికారులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు గాలి, నీరు భూమిని కలుషితం కాకుండా అన్ని రకాల కాలుష్య నివారణకు మొక్కలను నాటి సంరక్షించడమే సరైన మార్గం అని అన్నారు. వాతావరణ సమతుల్యతకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి భావితరములకు పచ్చని పర్యావరణాన్ని అందించాలని అన్నారు. పర్యావరణ విశిష్టతను తెలియజేస్తూ విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణం నుండి ర్యాలీను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీను పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, మెజిస్ట్రేట్లు బి.రామారావు, కె. సాయి శ్రీ, వి. శివ నాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ యు. కోటేశ్వరరావు, పి పీలు రాధాకృష్ణమూర్తి, పీవీడీ లక్ష్మి, ఎన్ లావణ్య, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, వన్టౌన్ సిఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ శివ ప్రసాద్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లు వెంకటేశ్వర్లు, ఎండీ సత్రాజ్ అలీ, ఎఫ్ ఆర్ ఓ సురేష్, బీట్ ఆఫీసర్ శ్రీరాములు, మెండు రాజమల్లు, న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిడుగు పాటుకు బాలుడు మృతి

**–ఇద్దరికి తీవ్రగాయాలు.**



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని రాఘవపురం గ్రామపంచాయతీ సీతానగరం గ్రామంలో పిడుగుపాటుకు గురై బాలుడు మృతిచెందిన ఘటన బుదవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సీతానగరం గ్రామానికి చెందిన మేకల విజయ్ సావిత్రి దంపతులు చిన్నకుమారుడు సంపత్ (14)అదే గ్రామానికి చెందిన గొగ్గెల శివకుమార్ లతో కలిసి గ్రామ శివారులోని మామిడి చెట్టు కింద ఆడుకుంటున్న సమయంలో మామిడి చెట్టు మీద పిడుగు వేయడంతో ముగ్గురు వ్యక్తులు సృహ కోల్పోయారు. మరొక బాలుడు రంజీత్ కాలకృత్యానికి వెళ్ళి తిరిగి వచ్చి స్పృహ కోల్పోయిన మిత్రులను చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య శాలకు తరలించారు. అప్పటికే బాలుడు సంతోష్ మృతిచెందినట్లు వైద్యులు దృవీకరించారు. మిగతా ఇద్దరినీ మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు.

## ఎనిమిదో వార్డులో బ్లీచింగ్ పనులు

కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్న్యూస్) – వర్షకాలం సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో ఎనిమిదో వార్డులోని పంజాబ్ గడ్డ లో ఆ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య బుధవారం బ్లీచింగ్ చల్లించారు. అనంతరం జమలయ్య మాట్లాడుతూ పంజాబ్ గడ్డ ప్రజలు సీజనల్ వ్యాధులు రాకుండా డ్రైనేజీలో దోమలు నిల్వ ఉండకుండా జ్వరాల రాకుండా ఉండాలని ఆరోగ్యవంతంగా ఉండాలని శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశాలనుసారం బ్లీచింగ్ చల్లిస్తున్నట్లు తెలిపారు. బ్లీచింగ్ చల్లించటానికి సహకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శేసాంజనేయస్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ లకు జమలయ్య ,వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలియజేసారు.



## పవన్ కళ్యాణ్ విజయం పట్ల అభిమానులు సంబరాలు

**– పవన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన పవన్ అభిమానులు**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యేగా గెలుపొందడంపై పవన్ కళ్యాణ్ అభిమానులు సంబరాలు నిర్వహించారు. బుధవారం చంద్రుగొండ మండల పరిధిలోని రావికంపాడు గ్రామంలో పవన్ కళ్యాణ్ అభిమానులు ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం గ్రామస్తులకు సీట్లు పంపిణీ చేసి రంగులు చల్లుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గా గెలుపొందటం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలను పవన్ కళ్యాణ్ నెరవేరుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గబ్బర్ సింగ్, పవన్ కళ్యాణ్ అభిమానులు భూపతి తిరుపతిరావు, బిటిఆర్ నాయుడు, భూపతి గోపి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

**– పర్యావరణాన్ని పరిరక్షించాలి**

**– ఎంపీడీవో అశోక్**





చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)– ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంపీడీవో వాసిరెడ్డి అశోక్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలపరిధిలో పెనగడప గ్రామపంచాయతీ పరిధిలోని మూలగుడం హ్యాబిటేషన్ లో చెరువు, కుంటల కట్టలపై మొక్కలు నాటారు. అనంతరం గ్రామస్తులతో పర్యావరణం పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించడమైనది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో మాట్లాడుతూ అందరూ విరివిగా చెట్లను నాటి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. మొక్కలను పరిరక్షిస్తే చక్కటి ఆక్సిజన్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గుంటి సత్యనారాయణ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిని పి వసంత, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ, ఏపీవో రఘుపతి, పంచాయతీ కార్యదర్శులు వై చెన్నకేశవ, ఎంసిహెచ్ రఘు, డి హనుమంతు, డిఆర్‌డిఓ నుండి సిడిడిఎల్‌ఆర్ సి డి రాజరత్నం, ఐఎన్‌ఎంపి పిఓ డి వీరన్న, ఈసి పిఎంకెపి రాజు, ప్లాంటేషన్ మేనేజర్ బి రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ అభిమానుల బైక్ ర్యాలీ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఆంధ్రాలో పవన్ కళ్యాణ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పవన్ కళ్యాణ్ అభిమానులు బుధవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు గడ్డం సాయి, బత్తిని వినోద్, రాకేష్ ,శశి, శేఖర్ ,విక్కీ ,రవి ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి మూడు ఎద్దులు మృతి.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధి లోనిచుక్కాల బోడు గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ తీగలు తగిలి మూడు ఎద్దులు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చుక్కాలబోడు గ్రామానికి చెందిన మాలోత్ ప్రవీణ్, మాలోత్ నరేందర్, మాలోత్ మోహన్ ల కు సంబంధించినఎద్దులు ఉదయం ఇంటిదగ్గర నుండి మేతకు వెళ్లి విద్యుత్ అధికారులు ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ ద్వారా కరెంటు తీగలు తగిలి మూడు ఏద్దులు చనిపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే మూడు సార్లు దుక్కి టేద్దులు మరణించినట్లు రైతులు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



**–గంగమ్మకాలనీ అంగన్వాడీ కేంద్రంలో మొక్కను నాటిన సిడిపిఓ రేవతి**

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని ఐసిడిఎస్ పాల్వంచ ప్రాజెక్ట్ రూరల్ సిడిపిఓ రేవతి పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల పంచాయతీ గంగమ్మకాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. పరిశ్రమల ద్వారా విడుదలయ్యే అనేక రసాయనిక కాలుష్యాల వల్ల పర్యావరణానికి విఘాతం కలిగిస్తుందని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని అంతరించిపోతున్న అడవుల ద్వారా పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని అన్నారు. అడవుల పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రభుత్వం అనేక విధాలుగా చర్యలు చేపడుతున్నప్పటికీ మానవ నిర్లక్ష్యానికి అడవుల్లో వృక్షాలను నరకటం మూలంగా నేడు పర్యావరణం ప్రమాదం లో పడిందని అందుకే విధిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగన్వాడి బడిబాట ర్యాలీ నిర్వహించి 3 సవంత్సరాలు నిండిన పిల్లలను సమీప అంగన్వాడి కేంద్రం లో చేర్పించాలని అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పోషకారంను క్రమం తప్పకుండా తీసుకోవాలని ఆరోగ్య సలహాలు సూచనలు తీసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ అశోక కుమారి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు బానోతు జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నీట్ ఫలితాలలో ఇల్లందు శ్రీ చైతన్య ప్రభంజనం.

ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) – ఎన్‌టిఏ ప్రకటించిన 2024 నీట్ ఫలితాలలో ఇల్లందు పట్టణానికి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా లెవెల్ లో ఉత్తమ ర్యాంకులను సాధించి ప్రభంజనం సృష్టించినట్లు ఆ కళాశాల కరెస్పాండెంట్ ప్రిన్సిపాల్ పత్తి శ్రీనివాసరావు తెలిపారు. బి సాయిచంద్ 720 మార్కుల గాను 440 మార్కులు సాధించి ఆల్ ఇండియా లెవెల్లో 5,565 ర్యాంకు సాధించారు. టి. భవ్యశ్రీ 720 మార్కులకు గాను 442 మార్కులు సాధించి 24, 614 ఆల్ ఇండియా ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. ఇల్లందు మండలంలోని ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.




## శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈనెల 10న ఇల్లందులో జరిగే జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిఓడబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు నోముల కళావతి పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో బిజెపి మోడీ అధికారంలోకి వచ్చాక మహిళల పరిస్థితి కడుదుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో స్త్రీలపై బాలికల పై లైంగిక వేధింపులు పెరిగిపోయాయని విచ్చలవిడిగా దాడులు, హత్యలకు పాల్పడుతున్న హంతకులను ప్రభుత్వాలు అండగా మారారన్నారు. స్త్రీలను హిందూ ముస్లిం మైనారిటీ మతం పేర, కులంపేర విభజన చేస్తున్న బిజెపి ఫాసిస్ట పాలనకు వ్యతిరే కంగా మహిళల రిజర్వేషన్ సాధనతో పాటు హక్కుల రక్షణ కోసం చట్టాల అమలు కోసం ఉద్యమాలకు సిద్ధం చేసేందుకు రాజకీయ శిక్షణ తరగతులు దోహదం చేస్తాయన్నారు. ఈ క్లాసులకు ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి సంధ్య, తెలంగాణ టీచర్స్ ఫెడరే షన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కవిత, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఊకే పద్మలు పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భయ్యా శారద, ఉపాధ్యక్షులు పెద్దగోని ఆదిలక్ష్మి, కల్తి రాములమ్మ, మోకాళ్ళ సుగుణ, కోశాధికారి జాడి మంజుల, రేళ్ళ నాగలక్ష్మి, చింత లాలమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మా పని తీరుకి నిదర్శనం 70 వేల మెజార్టీ

**- వెన్నుపోటు నాయకులను దూరం పెట్టాం**
**- బి.ఆర్.ఎస్ నాయకులను దగ్గరకు రానివ్వలేదు**
**- మేమున్నంత వరకు మాఫీయా ఆటలు సాగనివ్వం**
**- మా అనుమతి లేకుండా సభలు,సమావేశాలు,ర్యాలీలకు నో చాన్స్**
**- త్వరలోనే మున్సిపాలిటీలో అవినీతిని బయటకు తీస్తాం**
**- ముగ్గురు మంత్రుల అండతో ముందుకు వెళ్తాం**
**- ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి**
**- రాష్ట్ర నాయకులు డా.మట్టా దయానంద్**



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
సత్తుపల్లి నియోజకవర్గం లో ఆరు నెలల్లో జరిగిన పనితీరుకు నిదర్శనం 70 వేల మెజారిటీ అని ఎం.ఎల్.ఎ డా.మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు గాదే చెన్నారావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపార. పార్టీ కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషి వల్లే ఎంపీ అభ్యర్థి గెలుపు సాధ్యమైందన్నారు. గత 10 ఏళ్లలో జరగని అభివృద్ధిని, ఆరు నెలల్లోనే చేసామని, అభివృద్ధిని ఆదరించారు కనుక్కనే ,ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి భారీ మెజారిటీని కట్టబెట్టారన్నారు.10 సంవత్సరాల పాలనలో వారు చేయలేని పనులు మేము చేయడంతో, ప్రజలు 61 శాతం ఓట్లు వేశారన్నారు. ఈ విజయం మా బాధ్యతను మరింత పెంచిందని, రానున్న స్థానిక సంస్థలైన పంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్ ఎన్నికలలో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు. ఇందుకోసం కార్యకర్తలు, నాయకులు మరింత కష్టపడి పని చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉందని, ఆనాడు డబ్బు వరదలా పారిందని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు.రానున్న రోజులలో తమ పనితనం నీతి, నిజాయితీగా ఉంటుందన్నారు. తాము ఉన్నంతకాలం మాఫియా ఇక్కడ కుదరదని హెచ్చరించారు.మాఫియా పై ఉక్కు పాదం మోపుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీస్ ను తప్పకుండా అమలు అయ్యేలా ప్రయత్నం చేస్తామన్నారు.సత్తుపల్లి ప్రాంతం లో టిడిపి మద్దతు ఇచ్చిందని వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముగ్గురు మంత్రుల తోడ్పాటుతో ముందుకు నడుస్తూ, సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో మా పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ వారిని పార్టీ లో చేర్చుకోలేదని,అలానే స్వంత పార్టీలో ఉంటూ వ్యతిరేకంగా పనిచేసిన వాళ్ళను పక్కన పెట్టామన్నారు.పార్టీ కి వ్యతిరేకంగా కార్య కలాపాలు చేస్తే సహించమని, ఇక్కడ ఒకటే జెండా ,ఒకటే పార్టీ కార్యాలయం ఉంటుందని, మాకు తెలవకుండా ర్యాలీలు,సభలు, సమావేశాలు పెడితే చూస్తూ ఊరుకోమన్నారు. నీతి నిజాయితీ కూడిన పాలన అందిస్తామని,అవినీతిని కడిగి నీతి వంతమైన పాలన అందిస్తూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాలలోని నాయకులు, కార్యకర్తలకు తెలియకుండా ఎవ్వరిని పార్టీలో చేర్చుకోమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోటా సుశీల రాణి గణేష్, కౌన్సిలర్లు పద్మజ్యోతి రవీందర్ రెడ్డి, కంటే నాగలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గౌరి గూడెం మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి, పింగళి సామ్యేల్, ఆంబోతు రామారావు, వెంకటేశ్వరరావు, విరివాడ నాగభూషణం ,టోపీ శ్రీను, కమల్ పాషా, వంటల హనుమంతు, నరుకుళ్ళ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విజయం బాద్యతను మరింత పెంచింది

**- మంత్రిని కలిసిన ఎం.ఎల్.ఏ లు**
**- అభినందించిన మంత్రి తుమ్మల**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** కాంగ్రెస్ అభ్యర్దులు భారీ మెజార్టీతో గెలవటం భాధ్యతను మరింత పెంచిందన్నారు రాష్ట్ర వ్యవసాయ శాఖామత్యులు తుమ్మల నాగేశ్వరరావు. బుధవారం మండల పరిదిలోని పాకలగూడెంలోని తుమ్మల వ్యవసాయ క్షేత్రంలో మహబూబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు సత్తుపల్లి, అశ్వారావుపేట,వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్, జారే ఆదినారాయణ ,మాలోత్ రాందాస్ నాయక్ లు మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మహబూబాద్,ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో ఎం.ఎల్.ఏ లను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను తుమ్మల దృష్టికి తీసుకెళ్ళటమే కాకుండా ,సమస్యలను పరిష్కరించాలని ఆమె తుమ్మలను కోరారు.



## యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో క్యాన్సర్ కు అరుదైన చికిత్స

**- క్యాన్సర్ స్పెషలిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ గౌడ్**






ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): హైదరాబాద్ హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ కు అరుదైన చికిత్స చేసినట్లు ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది బాబుకు చేసిన అరుదైన చికిత్స గురించి వివరించారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన షేక్ అబ్దుల్ ఇషాక్ అనే ఏడాది బాబుకి కడుపు నొప్పి, బరువు పెరగకపోవడం, విరేచనం కాకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుండడంతో అతని తల్లిదండ్రులు పలు హాస్పిటళ్లకు తిరిగి చివరకు తమ వద్దకు వచ్చారన్నారు. బాబుకు పరీక్షలు నిర్వహించగా కడుపులో 2.5 కేజీల కణితి ఉన్నట్లు గుర్తించామన్నారు. దీనితో బయాప్సి చేయగా క్యాన్సర్ అని తేలిందిన్నారు. కాంప్ర హెన్సివ్ క్యాన్సర్ కేర్ విత్ పర్సనలైజ్డ్ ట్రీట్మెంట్ లో భాగంగా కీమో థెరపీ చేసి కణితి ని కరిగించి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సహాయంతో బ్లాడర్ వాల్ తో కణితి ని రిమూవ్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా యూరిన్, మోషన్ కెళ్లే నరాలను ప్రిజర్వ్ చేసి సర్జరీ చేయడంతో రోగి కొలుకున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో నే డిస్చార్జి చేశామన్నారు. ఇప్పుడు బాబు నార్మల్ గానే యూరిన్ కెళ్తున్నాడని ,ఇబ్బంది లేదని తెలిపారు. ఎటువంటి క్యాన్సర్ కైనా యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ లో వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. ముందుగా నే క్యాన్సర్ ను గుర్తించడం ద్వారా అడ్వాన్స్ టెక్నాలజీ వైద్యం ద్వారా తగ్గించవచ్చని తెలిపారు. ఉన్నతమైన వైద్యం ఇప్పుడు తమ హాస్పిటల్ లో అందుతోందన్నారు. ఈ సమావేశంలో రోగి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీ కన్నా ఎక్కువగా ధర కు విక్రయిస్తే చర్యలు

**నిషేధిత కలుపు, పురుగు మందులను అమ్మ రాదు**

**అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు, కలుపు మందులను రైతులకు విక్రయించరాదు**

**రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి**

**మధిర మండల ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



రైతులకు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరలకు ఎరువులు, విత్తనాలు కలుపు మందులను విక్రయిస్తే సహించేది లేదని మధిర మండల ఏ డి ఏ కొంగర వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక రైతు వేదికలో



పురుగుమందుల డీలర్లతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులను పురుగుమందుల షాపు యజమానులు మోసం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దుకాణాలలో లైసెన్స్ కనిపించే విధంగా ఉంచాలన్నారు. షాపులు గాని గోడౌన్ గాని మార్చేటప్పుడు కొత్త డోర్ నెంబర్ తో లైసెన్సును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. కంపెనీ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా సర్టిఫికెట్ మొలక శాతం రిపోర్ట్ తీసుకొని అమ్మకాలు చేయాలన్నారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే నిర్ధారించిన ధరలకే రైతులకు అమ్మాలని సూచించారు.ప్రతినెల విత్తన స్టాకు రిపోర్టు ఫామ్- డి లో ఆన్లైన్ అప్డేట్ చేయాలని వివరించారు. రైతులకు వారికి అమ్మిన విత్తనాలు ఎరువులు, పురుగుమందుల కు సంబంధించిన బిల్లును తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రైతులు కూడా వారి బాధ్యతగా బిల్లు అడిగి తీసుకోవాలని రైతులకు సూచించారు. ఎరువుల అమ్మకంలో ఫారం- ఓ లో లైసెన్సులో నమోదు చేసుకొని అమ్మకాలు జరపాలన్నారు ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ ధరకు విత్తనాలు ఎరువులు పురుగు మందులు రైతులకు విక్రయించరాదని అలా చేసిన యెడల షాపు యజమానులపై పిడి యాక్ట్ నమోదు చేయబడుతుందని హెచ్చరించారు. ఎరువులు తప్పనిసరిగా ఈ పి ఓ ఎస్ మిషన్లో స్టాక్ ఎంట్రీ చేసి అమ్మకం చేయాలి స్టాకు సంబంధించిన వివరాలను సరి చూసుకోవాలన్నారు. నిషేధిత పురుగుమందులను గడ్డి మందులలో అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు, ఏఈఓ లు షాపు యజమానులు పాల్గొన్నారు

## సాయిస్ఫూర్తి లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుక

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఎన్.ఎస్.ఎస్, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్, కన్వీనర్ నల్లంటి. వెంకటేశ్వరరావు సంయుక్తాధ్వార్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డా.వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్-5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని, విద్యార్థినీ,విద్యార్థులకు, ప్రజానీకానికి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రోత్సహిస్తూ ప్రభుత్వ , ప్రభుత్వేతర సంస్థలు, వ్యాపారస్తులు,స్వచ్ఛంద,సంస్థలు బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ చేస్తున్నాయన్నారు. కళాశాలలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ,కరెస్పాండంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి, , ఈసిఈ విభాగాధిపతి డా. పాముల. శేఖర్ బాబు ,ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ బలుసుపాటి. సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



# వైరారిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోరైతులకు సరిపడా పచ్చిరొట్ట విత్తనాలు అందించాలి

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులు నిరసన అధికారులకు వినతి**
**అవసరమైన విత్తనాలు 2200 క్వింటాళ్ల రైతులకు పచ్చిన విత్తనాలు 800 క్వింటాళ్ల ,మిగిలిన1400 క్వింటాళ్ల తక్షణమే రాష్ట్ర వ్యవసాయ శాఖ అందించాలి**



వైరా.సూర్యమేజర్ న్యూస్:ు- వైరా మండలం లో వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు తక్షణమే అందించాలి అని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం వైరా మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో రైతులకు 2200 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ద్వారా కేవలం 800 క్వింటాళ్ల మాత్రమే వైరా మండలం లో రైతులకు సరఫరా చేశారు అని వారం రోజులు నుంచి రైతులు పచ్చిరొట్ట విత్తనాలు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందని అనేక గ్రామాల్లో ఒక్క సంచి కూడా పచ్చిరొట్ట విత్తనాలు కూడా అందించలేదని మరోవైపు రుతుపవనాలు సకాలంలో వచ్చే అవకాశాలు ఉండటంతో రైతులు పచ్చిరొట్ట విత్తనాలు కోసం ఎదురుచూస్తున్నారు అని అన్నారు,వరి పంట జిల్లాలోనే అధిక విస్తీర్ణంలో సాగు ఉందని జిల్లా, రాష్ట్ర వ్యవసాయ శాఖ వైరా ఆయకట్టు రైతులు ప్రాధాన్యత గుర్తించి పచ్చిరొట్ట విత్తనాలు తక్షణమే అందించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, మాజీ ఎంపిపి బొంతు సమత, రైతు సంఘం నాయకులు పైడిపల్లి సాంబశివరావు, బెజవాడ వీరభద్రం, కొంగర నాగేశ్వరరావు, కొంగర సుధాకర్,సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు, బాజ్జోజ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లపై చర్యాలుంటాయా?

**మోనార్క్ డబ్బులు ఇచ్చేనా?**
**కష్టజీవుల కష్టం తినటం సబవేనా?లి**
**బెదిరింపులతో కార్మికుల నోరు నొక్కిది ఎవరు?**



కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జూన్05):మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కొంతమంది పారిశుద్ధ కార్మికుల నుండి 5 వేల రూపాయలు ఒక్కొక్కరి దగ్గర వసూలు చేసిన ఆరోపణలు వచ్చాయి. చెత్తాచెదారం ఎత్తుతూ పని చేసే కష్ట జీవుల వద్ద దోచుకోవటం ఏమిటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారి కష్టాన్ని ఈ విధంగా దోచుకోవటం పై కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పచాయతీ తీర్మానాల కోసం అధికారుల పేరు చెప్పి వసూలు చేసిన ఆ డబ్బులు పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధికారులు నాన్చుడి ధోరణి ప్రదర్శించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులే గుట్టుచప్పుడు కాకుండా వసూలు చేయించారనే ప్రచారం గ్రామంలో బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. దీనికి తోడు ఈ మోనార్కు ఎవడు చెప్పిన వినడు వినే పరిస్థితిలో లేడనే అధికారులు చేతులెత్తేశారా అన్న ప్రచారం గ్రామంలో జోరుగా ప్రచారం జరుగుతున్నది. కంటి తుడుపు చర్యగా చేస్తున్న పనిలో నుండి విధుల నుంచి తప్పించి వేరే పనిలో పెట్టడం ఇది దేనికి సంకేతం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇతను ఒకవేళ డబ్బులు వసూలు చేయకపోతే ఎందుకు చేసే పని నుండి తప్పించి ఉంటారని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విధుల నుంచి మార్చినప్పుడు పరిశీలించగా అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని అనుమానాలు బలంగా రేకెత్తిస్తున్నాయి. ఇది ఈలా ఉండగా విచారణ చేయవలసిన అధికారులు నేటి వరకు అక్రమ వసూళ్లపై ఎటువంటి విచారణ జరపకుండా వారి యొక్క డబ్బులు ఇప్పించకుండా నాన్చుడి దోరణలో వ్యవహరించడం కష్టజీవుల కష్టం తినడం సబబేనా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇది దేనికి సంకేతమని ఆలోచించవలసిన ఆవశ్యత ఎంతైనా ఉన్నది.పారిశుద్ధ కార్మికులు నిజాలు బయటకు చెప్పకుండా బెదిరింపులతో నోరు నొక్కుతుంది ఎవరు అంటూ అది తేలాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపితే తేటతెల్లమవుతుంది. కాయ కష్టం చేసుకునే కార్మికుల నోటి కాడ లాక్కొని నీచమైన దుస్థితికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా ఇలా వ్యవహరించడం సబబేన అంటు తోటి సిబ్బంది తమ ఆవేదన బయటపడకుండా వ్యక్త పరుస్తున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడిన ఈ మోనార్కపై చర్యలు ఉంటాయా అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారు వేసి చూడాల్సిందే.

మండల పంచాయతీ అధికారి వివరణ అక్రమ వసూలు పై ఎటువంటి చర్యలు తీసుకున్నారు అని మండల గ్రామ పంచాయతీ అధికారి సురేష్ బాబును వివరణ కోరగా గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తో వెళ్లి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# ఏపీలో తెలుగుదేశం అధికసీట్లు సాధించినందుకు స్వీట్ల పంపిణి



వైరా.సూర్యమేజర్ న్యూస్:ు- వైరా నియోజకవర్గ కేంద్రంలోని కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అత్యధిక మెజార్టీ సీట్లు సాధించటం పట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారం చేపట్టడం అభినందనీయమని అన్నారు గత అసెంబ్లీ ఎన్నికలలో తన గెలుపుకు సహకరించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు రెండు తెలుగు రాష్ట్రాలు పార్టీలకతీతంగా సమన్వయంతో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు ఎన్నికల వరకే పార్టీలని ఎన్నికలు అయిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకూరి చలపతి మండల అధ్యక్షులు కిలారి సురేంద్ర టౌన్ అధ్యక్షులు మన్నేపల్లి ప్రదీప్, మోతుకూరి వెంకట్రావు, రామారావు, పూర్ణచంద్రరావు, రామకృష్ణ జుంజుపల్లి జనార్ధన్, కోడుదాసు రాము రమేష్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, దాసరి దానియేలు,పమ్మి అశోక్, నాగిరెడ్డి, చింత నిప్పు మాధవరావు, మోరంపూడి బాబురావు, బీడీకే రత్నం, పొదిలి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ ఫలితాల్లో న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

**ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులు**
**-విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే రామ్ దాస్**



వైరాసూర్యమేజర్ న్యూస్:నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ డి ఏ) ప్రకటించిన మెడికల్ ఫలితాల్లో వైరా కు చెందిన న్యూ లిటిల్ ఫ్లవర్ కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ కళాశాలకు చెందిన ఎక్కిరాల కీర్తి ఆల్ ఇండియాలో 2061 గుడిబుడి ఉదయ భాస్కర్ 4364 ఉండ్రు అజయ్ బాబు 21270 ర్యాంకులు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ మిఠాయిలు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా ప్రాంత విద్యార్థులకు న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థ నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఖమ్మం జిల్లాకేఈవిద్యాసంస్థ తలమానికంగా నిలిచిందని కొనియాడారు. మొదటి బ్యాచ్ లోనే ఐఐటి ఎన్ఐటి లాంటి ప్రతిష్టాత్మక జాతీయస్థాయి విద్యాసంస్థలకు విద్యార్థులు ఎంపిక అయ్యేలా విద్యా సంస్థ యాజమాన్యం కృషి చేయడం అభినంద నీయమన్నారు. నీట్ పరీక్ష ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులు మెడిసిన్లో సీట్లు సాధించటం వైరాకెగర్వకారణం అన్నారు. ఈ విద్యా సంస్థ భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి వైరా కీర్తి ప్రతిష్టలను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు కరస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు కు ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాల మొదటి బ్యాచ్ నీట్ పరీక్షలకు కష్టపడి చదివి ర్యాంకులు సాధించడం న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థకవిద్యాసంస్థకే గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో మరిన్ని ర్యాంకులు సాధిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. నాయకులు కట్ల రంగారావు కరస్పాండెంట్ డాక్టర్ పోతినే భువనేశ్వర్ రావు డైరెక్టర్లు డాక్టర్ కాపాముురళీకృష్ణ. కుర్ర సుమన్ లగడపాటి ప్రభాకర్ రావు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యేసుకు నివాళులు అర్పించిన పలు రాజకీయ పార్టీల నేతలు

కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 5 :
మండల పరిధి లోని తాళ్లూరువెంకటాపురం గ్రామానికి చెందిన సోంబత్తిని యేసు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తన నివాస గృహంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీల నేతలు ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో ప్రముఖులు సి పి యం పార్టీ జిల్లా నాయకులు తాతా భాస్కరరావు ,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శేషగిరిరావు, ప్రస్తుత జడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, మాజీ యం పీ టీ సీ మహిళా సభ్యురాలు మర్శకట్ల మేరమ్మ పెద్ద దర గయ్య పోచవరం సొసైటీ అధ్యక్షులు, నర్వనేని పెద్ద అంజయ్య, పెద్దకోరుకొండి మాజీ గ్రామ సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకు, గ్రామ సి పి యం పార్టీ నాయకులు ముదిగొండ్ల అంజయ్య, సొంబత్తిని కృష్ణ వెంకటాపురం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్ద దరగయ్య , మాజీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాదు, జెర్రిపొత్తుల కోటయ్య జొన్నలగడ్డ బాలరాజు సోంబత్తిని రాయప్ప తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ ప్రవేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ ఏది

**అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్ చేస్తూ ఫీజుల దందా కు పురికలుపుతున్నవైనం**
**గుర్తింపు లేని కార్పొరేట్ ప్రవేట్ కళాశాలలను. గుర్తించండి...**
**విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే తరగతులు ఎలా ప్రారంభిస్తారు**
**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతి**




మధిర, సూర్య మేజర్ న్యూస్:ప్రవేట్ కార్పొరేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ ఏది,గుర్తింపు లేని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని, గుర్తింపు లేని కళాశాలలు మరియు అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేస్తున్న అకాడమీలను గుర్తించి ఆ అకాడమీలపై క్రిమినల్ కేసులు బనాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...బుధవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్. మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా. ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకపోయినా అడ్మిషన్లు చేస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాకుండానే కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు తరగతులు ఎలా ప్రారంభిస్తారు అని ఆయన ప్రశ్నించారు. కొన్ని కళాశాలలో అడ్మిషన్లు అయిపోయాయని బోర్డు పెట్టడం బాధాకరమన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారు తప్ప గుర్తింపు లేని కళాశాలలును గుర్తించి ఆ కళాశాలల పై చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యను సంతలో సరుగ్గా మార్చేశాయి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు మార్కెట్ కేంద్రాలుగా మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆయా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల కళాశాలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్స్ కు సెపరేట్ యూనిఫామ్ సపరేట్ ఫీజులు వసూలు దందా కీ పురి కలుపుతున్నారు అని అన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ఈ జిల్లాలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు..

హైదరాబాద్ తర్వాత విద్యా రంగంలో అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో వివిధ అకాడమీ ల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్ చేస్తూ ఫీజుల దందా చేస్తున్న అకాడమీయులపై చర్యలు తీసుకోవాలి అని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల సంఖ్యకునుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలలు మరియు సకాలంలో పాఠ్యపుస్తకాలు మరియు శిథిలా వస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఖమ్మం జిల్లా సమితి కోరుతుంది. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ నాగుల మేర శివ వంశి జిల్లా నాయకులు హరికృష్ణ సతీష్ నరేష్ గోపి తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత పాఠశాలలో మందుబాబుల చిందులు

### అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం ధ్వంసం





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని చిరునోముల ఉన్నత పాఠశాలలో మందుబాబులు మద్యం సేవించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. మంగళవారం రాత్రి ఉన్నత పాఠశాల గేటు దూకి లోపలకు ప్రవేశించారు. మద్యం సేవించి అక్కడే సీసాలను పగులగొట్టారు. పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసి కుదరక పోవడంతో కర్రలతో ధ్వంసం చేశారు. ఆట వస్తువులను చిందర వందరగా పడవేశారు. పాఠశాల గదులకు వేసిన తాళాలను పగులకొట్టారు. ఈ సంఘటన పై అంగన్వాడీ కార్యకర్త విజయలక్ష్మి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వసతి గృహాల ను సద్వినియోగం చేసుకోవాలి

### చెరువుమాధారం సంక్షేమాధికారి ఆర్. ఓదెలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని చెరువుమాధారం ఎస్సీ బాలుర వసతి గృహం సంక్షేమాధికారి ఆర్.ఓదెలు సూచించారు.మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం వసతి గృహాలలో చేరాలని విస్తృతంగా ప్రచారం చేశారు.కరపత్రాలు పంపిణీ చేశారు.ప్రధాన సెంటర్, ప్రభుత్వ పాఠశాలల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకార్యలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.3 వతరగతి నుంచి 10 వ తరగతి వరకు ఇంగ్లీషు,తెలుగు మీడియలో విద్యార్థులకు అవకాశం ఉన్నట్లు తెలిపారు.ఉచిత విద్య, నాణ్యమైన భోజనం, ఉచిత వసతి తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఉచిత బట్టలు,నోటు పుస్తకాలు,బ్యాగులు, దుప్పట్లు,ట్రంకు పెట్టెలు, రగ్గులు,స్పోర్ట్స్ బూట్లు, స్టడీ మెటీరియల్ తదితర సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు అడ్మిషన్ ప్రారంభమైనప్పుడు తెలిపారు.ప్రభుత్వం అందించే సౌకర్యాలను పొంది ఉన్నత చదువులతో ప్రయోజకులు కావాలని కోరారు.వసతి గృహంలో విద్యార్థులను చేర్పించి వారి భవిష్యత్తును మార్చేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఆధార్ కార్డు జిరాక్స్,కులం, ఆదాయం,సర్టిఫికెట్ మరియు నాలుగు పాస్ ఫోటో లు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.



## మెడికల్ ఫలితాల్లో న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

### ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులు

### -విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే రామ్ దాస్

వైరాసూర్యమేజర్ న్యూస్:నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ డి ఏ) ప్రకటించిన మెడికల్ ఫలితాల్లో వైరా కు చెందిన న్యూ లిటిల్ ఫ్లవర్ కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ కళాశాలకు చెందిన ఎక్కిరాల కీర్తి ఆల్ ఇండియాలో 2061 గుడిబుడి ఉదయ భాస్కర్ 4364 ఉంద్రు అజయ్ బాబు 21270 ర్యాంకులు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ మిఠాయిలు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా ప్రాంత విద్యార్థులకు న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థ నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఖమ్మం జిల్లాకేఈవిద్యాసంస్థ తలమానికంగా నిలిచిందని కొనియాడారు. మొదటి బ్యాచ్ లోనే ఐఐటి ఎన్ఐటి లాంటి ప్రతిష్టాత్మక జాతీయస్థాయి విద్యాసంస్థలకు విద్యార్థులు ఎంపిక అయ్యేలా విద్యా సంస్థ యాజమాన్యం కృషి చేయడం అభినంద నీయమన్నారు. నీట్ పరీక్ష ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులు మెడిసిన్లో సీట్లు సాధించటం వైరాకెగర్వకారణం అన్నారు. ఈ విద్యా సంస్థ భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి వైరా కీర్తి ప్రతిష్టలను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు కరస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు కు ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాల మొదటి బ్యాచ్ నీట్ పరీక్షలకు కష్టపడి చదివి ర్యాంకులు సాధించడం న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థకవిద్యాసంస్థకే గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో మరిన్ని ర్యాంకులు సాధిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. నాయకులు కట్ల రంగారావు కరస్పాండెంట్ డాక్టర్ పోతినే భువనేశ్వర్ రావు డైరెక్టర్లు డాక్టర్ కాపామురళీకృష్ణ. కుర్ర సుమన్ లగడపాటి ప్రభాకర్ రావు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోన్ ద్వారా పిర్యాదు కు స్పందించి తనిఖీలు చేసిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి.



**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 5:**

స్థానిక మమత హాస్పిటల్ రోడ్ లోని రాయల్ గ్రాండ్ రెస్టారెంట్‌లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఒక వ్యక్తి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా తనిఖీలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రమాదకర కెమికల్స్ వాడరాదని నిర్వహకులకు సూచించారు. లోపాలను సరిదిద్దడానికి నిబంధనల ప్రకారం ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కారం, అనుమానిత ఆహార పదార్థాల నమూనాలు సేకరించి, ల్యాబ్ కు పంపించినట్లు, ల్యాబరేటరీ పరీక్షల ఫలితాలను బట్టి తగుచర్యలు చేపట్టనున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపారు.



# విజన్ డాక్యుమెంట్లో చేర్చిన వాటిని అమలు చేసేందుకు కృషి

**-ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు**

**-విలేకరుల సమావేశంలో తాండ్ర వినోద్ రావు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపుకై పనిచేసిన ప్రతి కార్యకర్తకి బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం బిజెపి క్యాంపు కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని విజన్ డాక్యుమెంట్ లో పొందుపరిచిన అంశాలను ముందుకు తీసుకెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో దృష్టిపెడతామని తమ సత్తా చాటుతామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో మమేకమై పనిచేస్తామని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని అన్నారు. నేను ఈ ఒక్క పార్లమెంట్ ఎన్నికలకు మాత్రమే రాలేదని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎన్నికల బరిలోకి వచ్చానని తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు బిజెపి జిల్లా అధ్యక్షులు గల సత్యనారాయణ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తో పోలిస్తే ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి జనాదరణ పెరిగిందని ఖమ్మం పార్లమెంటును అభివృద్ధి చేయడంలో ప్రజల పక్షాన పోరాటం చేయడంలో మా బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు.ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి 1.20 లక్షల ఓట్లు వేసిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు నరేంద్ర మోడీ సంక్షేమాన్ని అభివృద్ధిని ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో విజయం సాధించారని పేర్కొన్నారు. ఒక్కో పార్టీ ఓటుకు డబ్బులు పంచారని అయినప్పటికీ ఓటర్లు బిజెపి వైపు మొగ్గు చూపించారని అన్నారు బిజెపి విజయానికి కృషి చేసిన టిడిపి ఎమ్మార్పీఎస్ జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జాతీయ నాయకులు సుధాకర్ రెడ్డి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పార్లమెంట్ బోర్డు మెంబర్ డాక్టర్ లక్ష్మణ్ బస్టర్ కాకతీయ మహారాజ్ బంజ్ దేవ్ కాకతీయ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చావా కిరణ్ అల్లిక అంజయ్య,శ్యామ్ రాథోడ్, గెంటేల విద్యాసాగర్ తదితరులుగల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో..తాండ్ర వినోద్ రావు కామెంట్స్...ఓటు వేసి మీ వెంట మేము ఉన్నామని చెప్పిన ఓటర్లకు ధన్యవాదాలు.ఎక్కువ ఓట్లు వస్తే బాగుండని అనుకున్నాం.ప్రజాతీర్పు ను గౌరవిస్తున్నాను.విజన్ డాక్యుమెంట్ లో ఏమైతే పెట్టామో, అవి ముందుకు తీసుకెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తాం.ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో రానున్న కార్పొరేషన్,స్థానిక ఎన్నికల్లో దృష్టి పెడతాం. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజలతో మమేకమవుతాం.నేను ఏఒక్క ఎన్నికకు రాలేదు.గెలిచిన రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. గల్లా సత్యనారాయణ కామెంట్స్... మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలతో పోలిస్తే భారతీయ జనతా పార్టీకి పెద్ద ఎత్తున ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు వేసినందుకు ఖమ్మం పార్లమెంటును అభివృద్ధి చేయటంలో మరియు ప్రజల పక్షాన పోరాటం చేయడంలో మా బాధ్యత మరింతగా పెరిగింది.1.20 వేల ఓట్లు వేసిన ప్రజానీకానికి ధన్యవాదాలు.నరేంద్రమోదీ గారి సంక్షేమాన్ని, మరియు అభివృద్ధిని ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల వద్దకు తీసుకెళ్లారు.ఒక పార్టీఓటుకు వేయి,మరొక పార్టీ 5 వందలు పంచె ప్రయత్నం చేశారు.టీడీపీ, ఎమ్మార్పీఎస్,జనసేన పార్టీల నాయకుల కృషికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర పార్టీ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి వర్యులు శ్రీ కిషన్ రెడ్డి గారికి,జాతీయ నాయకులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి,జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి,జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గారికి,పార్లమెంట్ బోర్డ్ మెంబర్ డాక్టర్ లక్ష్మణ్ గారికి,బస్తర్ కాకతీయ మహరాజ్ బంజ్ దేవ్ కాకతీయ గారికి,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## భారీ మెజారిటీతో విజయం సాధించిన పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని



**– కలిసి శుభాకాంక్షలు తెలిపిన లింగాల రవి**

**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్..**

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన రామ సహాయం రఘురామరెడ్డిని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ అభినందించారు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన రామ సహాయం రఘురామిరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని లింగాల రవికుమార్ ఆకాంక్షించారు ఖమ్మం పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తనకు మద్దతు ప్రకటించి తన విజయం కోసం కృషి చేసిన లింగాల రవికుమార్ కు ఖమ్మం పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన రామ సహాయం రఘురామిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోరాటలతో ప్రజా విశ్వాసం పొందుతాం - బీఆర్ఎస్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్ 5)ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజావిశ్వాసం పొందుతామని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ అన్నారు. బుధవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో గెలుపు ఓటములు సహజమని ఓటమి కార్యకర్తలు కృంగి పోవాల్సిన అవసరం లేదన్నారు. ఓడినా, ప్రజలకు కేసీఆర్పై విశ్వాసం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవటానికి ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అలవిగాని హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవపట్టించి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కేసీఆర్ పథకాలే అమలు చేస్తున్నారు తప్ప కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయటం లేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సమయాత్తం అయి గ్రామీణ ప్రాంతం సత్తాచాటుదామన్నారు.

## మట్టిలో మాణిక్యం ప్రకృతి .....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

నీట్–2024 పరీక్షా ఫలితాల్లో కూసుమంచి మండల కేంద్రానికి చెందిన వడ్లమూడి ప్రకృతి ప్రతిభను చాటింది. జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించింది. మొత్తంగా 720 మార్కులకు గాను 651 (98.75శాతం) వచ్చాయి. కూసుమంచి ఉన్నత పాఠశాలలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, లోక్య తండాలో ప్రభుత్వ టీచర్ గా పనిచేస్తున్న చావా స్వరూల ల కూతురు ప్రకృతి చిన్నతనం నుంచే చదువులో ప్రతిభను కనబరిచేది. పాఠశాల విద్య ఆరు నుంచి పదో తరగతి వరకు పాలేరు నవోదయ పాఠశాలలో కొనసాగింది. జన విజ్ఞాన వేదిక నిర్వహించిన పోటీ పరీక్షలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆటల్లోకూడా ప్రతిభ చాటింది. కబడ్డీలో క్లస్టర్, జాతీయ స్థాయిలో పాల్గొని బహుమతులు అందుకుంది. ఎన్ సీసీ లో రాణించి అవార్డు అందుకుంది. హైదరాబాద్ శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ బైపీసీ పూర్తిచేసింది. బైపీసీలో కూడా అత్యధిక మార్కులు సాధించింది. ప్రకృతిని ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎంఈవో రామాచారి, మండల నోడల్ అధికారి రాయల వీరస్వామి,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## సింగరేణిలో గంజాయితో ఉన్న యువకుల ఆరెస్టు...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్ 5)గంజాయి తీసుకవచ్చి విక్రయిస్తున్న యువకులను కారేపల్లి పోలీసులు వలపన్ని పట్టుకున్న ఘటన కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి వద్ద బుధవారం జరిగింది. కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు సత్యనారాయణపురం కు చెందిన జోగా సంతోష్, పూనెం సందీప్ లు భద్రాచలంలో పరిచయం ఉన్న వ్యక్తుల వద్ద నుంచి గంజాయిను తీసుకవచ్చి ఇల్లందు,ఉసిరికాయలపల్లి ప్రాంతాలలో విక్రయిసున్నారు. విశ్వాసనీయ సమాచారం మేరకు కారేపల్లి ఎస్సై రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు వలపన్ని పట్టుకొని వారి వద్ద నుంచి 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి యువకులను ఆరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.గంజాయికి సంబంధించి సమగ్ర విచారణ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## మైనర్లు వాహనాలు నడుపుతూ..పట్టుబడితే వాహన యాజమాని సైతం న్యాయస్థానం ఎదుట హాజరు: ట్రాఫిక్ ఏసీపీ

**-ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**



ఖమ్మం, సూర్య ప్రతినిధి. మైనర్లు వాహనాలు నడుపుతూ.. పట్టుబడితే డ్రైవింగ్ చేసిన వ్యక్తితో పాటు వాహన యాజమాని సైతం న్యాయస్థానం ఎదుట హాజరుపరచడం జరుగుతుంది.గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని తెలిపారు. ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వాహన యాజమాని ని న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని ట్రాఫిక్ ఏసీపీ విజ్ఞప్తి చేశారు.ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు వరకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 255 మైనర్ డ్రైవింగ్ వాహనాలకు 1,27,500 జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

## విత్తనాలు చల్లే విధానాన్ని పరిశీలించిన లిఏవో పవన్ కుమార్





వైరా.సూర్యమేజర్ న్యూస్::

వైరా మండల పరిధిలోని తాటిపూడి గ్రామంలో వైరా వ్యవసాయ సంచాలకులు టీ కరుణ శ్రీ మేడం,ఎంఏఓ ఎస్ పవన్ కుమార్,వైరా మండల ఏ ఈ ఓ లు, తాటిపూడి రైతులు బండి నాగేశ్వరరావు వాసు కాంపల్లి సైదులు వారి పొలాల్లో పచ్చిరొట్ట ఎరువులైన జీలుగులు విత్తనాలు చల్లే విధానాన్ని, అదేవిధంగా రైతులు కొనుగోలు చేసినటువంటి జీలుగుల బ్యాగులను రైతులు సక్రమంగా వారి పొలాల్లో వినియోగించుకుంటున్నారా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలన గావించడం జరిగింది. రైతులకు ముఖ్యంగా తెలియజేసే విషయ మేమనగా పచ్చి రొట్ట విత్తనాలైనా జీలుగులు రైతుల పొలాల్లో చల్లుకొని భూసారాన్ని పెంపొంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. కావున రైతులు జీలుగా తీసుకున్న బ్యాగులు అన్ని పొలాల్లోనే చల్లుకొని భూసారాన్ని పెంపొందించవలసిందిగా కోరడమైనది.

# పేరుపేరునా ధన్యవాదలు..!

**- ఆర్ఆర్ఆర్ విజయానికి తోడ్పాటునందించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు**

**- పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**



ఖమ్మం, సూర్య ప్రతినిధి

ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి 4.67లక్షల పై చిలుకు ఓట్ల మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టిన ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి సారథ్యంలో ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య పర్యవేక్షణలో శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేసి ఇంతటి భారీ విజయానికి కారకులైన ఎమ్మెల్యేలకు, జిల్లా పరిషత్ చైర్మన్లకు, వైస్ చైర్మన్లకు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లకు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు, కార్పొరేటర్లకు, వార్డు కౌన్సిలర్లకు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లకు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లకు, ఇతర ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే రామసహాయం రఘురాం రెడ్డిని బలపరిచి ఆయన విజయంలో భాగస్వామ్యులైన సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ, తెలుగుదేశం, టీజేఎస్ పార్టీల ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులకు, ఆ పార్టీ ముఖ్య నాయకులకు ధన్యవాదలు తెలిపారు. అలాగే తమ అమ్యూలమైన సమయాన్ని వెచ్చించి ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో జరిగిన ఆర్ఆర్ఆర్ ఎన్నికల ప్రచారాన్ని యావత్తు ప్రజానీకానికి తెలిసేలా కృషి చేసిన పాత్రికేయ మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు రోజుల్లోనూ వారందరి తోడ్పాటు కాంగ్రెస్ పార్టీకి ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు ఆ ప్రకటనలో దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# మాదిగల జనసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన

**-రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ఖమ్మం, సూర్య బ్యూరో

హైదరాబాద్ లోని రెవెన్యూ మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు, తొలి యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి అధ్యక్షతన మాదిగల జనసభ పోస్టర్లను ఆవిష్కరించినారు.పిడమర్తి.రవి మాట్లాడుతూ మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో జూన్ 7 నుంచి జరుగుతున్న మాదిగల జనసభను జయప్రదం చేయాలని మాదిగ జే.ఏ.సి. మరియు అనుబంధ సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులను కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వక్కలగడ్డ.చంద్రశేఖర్, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్దే.యాదయ్య, డా.బి.ఆర్.అంబేద్కర్ సంక్షేమ సంఘం



వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జెల్లి. మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో బస్సు బోల్తా

**-తీర్థయాత్రలకు బయలుదేరిన పెనుబల్లి మండల వాసులు**

**- తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం, -15 మందికి గాయాలు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

మెదక్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుబల్లి మండలం చెందిన యాత్రికులకు గాయాలు అయ్యాయి. మెదక్ జిల్లా మండల పరిధిలోని వల్లూరు గ్రామం వద్ద పెనుబల్లి మండలం, సత్తుపల్లి కి చెందిన యాత్రికులు ప్రయాణిస్తున్న మినీ బస్సు అదుపు తప్పి బోల్తా పడడంతో 21 మందిలో 15 మంది యాత్రికులకు గాయాలు అయ్యాయి. నలుగురు యాత్రికులకు తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ గ్రామానికి చెందిన రాధిక, వెంకటరెడ్డి, సుశీల, రజిని, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఉమా సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, రమణ, సుధా, కిట్టు, సత్తుపల్లి కి చెందిన కొందరు మొత్తం 21 మంది గత నెల 20వ తేదీన తీర్థయాత్రలకు బయలుదేరి అక్కడే మినీ బస్సు అద్దెకు తీసుకొని కాశీ, అయోధ్య, బైంసా అరణ్యం మొదలగు తీర్థయాత్రలకు బయలుదేరి పుణ్యక్షేత్రాలను దర్శించుకొన్నారు. తీర్థయాత్రను ముగించుకొని తిరుగు ప్రయాణంలో నార్సింగ్ స్టేషన్ పరిధిలోని వల్లూరు వద్ద 44 వ జాతీయ రహదారిపై బుధవారం ఉదయం బస్సు అదుపుతప్పి బోల్తా పడటంతో ప్రమాదం చోటు చేసుకుందని స్థానిక బాధితుల కుటుంబ సభ్యులు



తెలిపారు. గాయపడ్డ వారిని తుఫాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అంబులెన్సుల్లో హైదరాబాదుకు తరలించారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారాలని అరికట్టాలి

**-అనుమతి లేని ప్రైవేట్ కాలేజీలు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి**



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్య వ్యాపారం చేస్తూ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ఎన్నికల హామీలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేయాలని, (ఏఐఎస్ఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ మండల పట్టణ కేంద్రంలో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలను ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం నిబంధనలను పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) పక్షాన డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టే విధంగా ఫీజుల నియంతన చట్టాన్ని కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం బలవపేతానికి ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లు, యూనివర్సిటీలో, మౌలిక వసతులు కల్పించి, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు పెరిగేలాగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యార్థులకు, యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విద్యార్థులకు ఇస్తామన్న ఎలక్ట్రానిక్స్ స్కూటీలు, ల్యాబ్ టాప్స్, మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని విద్యార్థులకు ప్రభుత్వ విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే ఫీజుల పేరిట ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంతన చట్టాన్ని కఠినంగా అమలు చేసి నిబంధనలు పాటించని విద్యాసంస్థలను సీజ్ చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయలును ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గ కార్యదర్శి, అక్కనపల్లి నాగేంద్రబాబు, మండల నాయకులు, రాజు, వెంకట్, రాము, రఘు,తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆధ్వర్యంలో ర్యాలీ



మణుగూరు,సూర్య( మేజర్ న్యూస్)- ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో మణుగూరు పట్టణంలో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న మెజిస్ట్రేట్ కంబబు సూరి రెడ్డి, మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిర్రా రవికుమార్, పి,పి సాంబ దుర్గ బాయి,కందిమల్ల నరసింహారావు, విజయ్ ,పోశం భాస్కరరావు, రుద్ర వెంకట్, సర్వేశ్వరరావు, వాగ బోయిన రమేష్ ,వాసవి ,సూపర్డెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ రేఖ, స్టెనో ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ సుస్మిత, టైపిస్ట్ ఝాన్సీ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకర్, కాపిస్ట్ రవళి, రికార్డ్ అసిస్టెంట్ పేరు నరేంద్ర, వెంకటేశ్వర్లు, నాగేంద్ర, చిన్నమ్మ, భారతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకి 3 దుక్కి టెద్దులు మృతి



కరకగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - మండలపరిధిలోని రంగాపురం, గొల్లగూడెం మధ్య ప్రధాన రహదారి ప్రక్కన పిడుగు పాటుకి 3 దుక్కి టెద్దులు మృత్యువాత పడటం జరిగింది.ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళ్లు

**-రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి**

**-బత్తుల వెంకటేశ్వర్లు**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళ్లు అనే అంశంపై జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయా లని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గం పాడు మండల పరిధిలో తాళ్ల గుమ్మూరు, పంచాయ తీ పరిధిలో పనిచేస్తున్న ప్రాంతాలను సందర్శించి ఉపాధి కార్మికులతో ఆయన మాట్లాడారు.రాష్ట్ర సదస్సుకు గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈనెల 10న రాష్ట్ర సదస్సు ఉంటుందని ఆయ న పేర్కొన్నారు. బూర్గంపాడు మండలంలో నెల రోజు లు ఉపాధి పర్యటనలు చేస్తూ వారి సమస్య లను అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నా రు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. మంచినీళ్ల గాని పని ప్రదేశంలో టెంట్లు ఆటో చార్జీలు గడ్డ పలువు తట్లు పనిలో దెబ్బల తగిలిన వారికి మెడికల్ బిల్లు ఇవ్వట్లేదని ఆయన అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన రూ 300లు కార్మికులకు ఇవ్వట్లేదని, కొలతలు పేరుతో తక్కువ వేతనం ఇస్తున్నారని ఆయన పేర్కొ న్నారు. సంవత్సరంలో వంద రోజులు పూర్తిగా పని చూపించట్లేదని, మిగిలిపోయిన మాస్టర్లు రద్దయి తున్నాయని ఆయన ఆరోపించారు. ఇవన్నీ మంత్రి సీతక్కకు వినతి పత్రంలో అందిస్తామనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అందాల మాధవి, తిరపతమ్మ, గోపాలరావు, భాస్కరరావు, విజయ లక్ష్మి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ జిఎఫ్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం




చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఇండియన్స్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ (ఐఎస్ జిఎఫ్) ఆధ్వర్యంలో మండలంలోని బాబు క్యాంపు గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ రామాలయం ఎదురుగా కొత్తగూడెం - ఖమ్మం ప్రధాన రహదారిలో డివైడర్ మధ్య మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ జిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం, ముఖ్య సలహాదారులు బాబురావు (మాజీ సర్పంచ్ ), ఎస్ జిఎఫ్ జిల్లా కార్యవర్గ ప్రతినిధులు జ్యోతి రాణి, జరీనా, సోనా,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి వైద్యానికి ఎమ్మెల్యే పాయం సహాయం

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రానికి చెందిన రేసు వెంకన్న కుమారుడు రేసు మళ్ళేష్ డిగ్రి చదువుతున్నాడు. ఈ మధ్య అనారోగ్యానికి గురై వైద్యం కోసంకొత్తగూడెం వెళ్ళగా వైద్యులు పరీక్షించి హైదరాబాద్ నిమ్స్ కు తీసుకు వెళ్ళాలని తెలిపారు. నిమ్స్ లో వైద్యానికి సుమారు రూ 4 లక్షలు పైనే అవుతుందని వైద్యులు తెలిపారు. అసలే నిరుపేద కుటుంబానికి చెందిన రేసు వెంకన్న తన కుమారుడు మళ్ళేష్ కు వైద్యం చేయించుకోలేని పరిస్తితి .ఏమి చేయాలో తోచని స్తితిని గమనించి స్తానిక వైస్ ఎంపీపి రేసు ఎల్లయ్య పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని కలిసి విషయం తెలుపగా వెంటనే స్పందించిన పాయం వెంటనే హైదరాబాద్ క్యాంప్ కార్యాలయానికి ఫోన్ చేసి సీయం రిలీఫ్ ఫండ్ కింద అడ్వాన్స్ గా రూ. రెండున్నర లక్షల ఎల్ .ఓ.సి ఇప్పించడం తో వైద్యం మొదలైంది తక్షణమే స్పందించిన పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కుటుంబ సభ్యులతో పాటు వైస్ ఎంపీపి రేసు ఎల్లయ్య కృత్ఞతలు తెలిపారు.



సూర్య

గురువారం 06, జూన్ 2024

# దమ్మపేటలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం...భారీ ర్యాలీ

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల కేంద్రంలోని అటవీ అధికారి కార్యాలయంలో దమ్మపేట రేంజ్ అటవీ అధికారి కరుణాకరచారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అటవీ సిబ్బంది అటవీ అధికారి కార్యాలయం నుండి మందలపల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేశారు. దర్భంగా అటవీ అధికారి కరుణాకరచారి మాట్లాడుతూ అడవులను కాపాడుకుంటేనే పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ఉంటుందని ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా అడవులకు ముప్పు వాటిల్లకుండా చూడాలని ఇళ్ల పరిసర ప్రాంతాలలో మొక్కలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



## టిడిపి ని అధికారంలోకి తీసుకొచ్చిన ఆంధ్ర ప్రజలకు కృతజ్ఞతలు

**–టిడిపి అధ్యక్షులు ఎండి వలీ పాషా..**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో మంగళవారం ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడును నాలుగోసారి ముఖ్యమంత్రిని చేసే దిశలో కృషిచేసిన ఓటరు మహాసేయులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండీ వలీపాషా బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తిరుగులేని మెజార్టీలను ఇచ్చి జనసేన పార్టీ భాగస్వామ్యంతో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం హర్షనీయమని అన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల ఫలితాల ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అవకాశం ఉందని ఈ సందర్భంగా ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## ఆక్రమించిన అడవి భూములను స్వాధీనం చేసుకుంటాం - రేంజర్



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) మణుగూరు రేంజ్ పరిధిలో కమలాపురం గ్రామంలో కొందరు వ్యక్తులు అన్యకాంతం చేసిన అటవీ భూములను వెంటనే స్వాధీనం చేసుకుంటామని అటవీ భూములను అక్రమంగాఆక్రమించుకున్న సంబంధిత వారిపై శాఖ పరియన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామనిఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ద్వాల్యా తెలియజేశారు.

## ఘనంగా ఉపరితల గనిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కోయగూడెం ఉపరితల గనిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు బుధవారం సింగరేణి అధికారులు తెలిపారు.గని మేనేజర్ రాజు మాట్లాడారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి ఏటా జూన్ 5న జరుపుకుంటామని, మన భూమిని రక్షించడానికి,సంరక్షించవలసిన తక్షణ అవసరాన్ని గుర్తు చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరంఒక విభిన్న థీమ్ తో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఇది పర్యావరణ సమస్యలను ప్రతిబింబిస్తూ ఏకీకృత ప్రపంచ ప్రతిస్పందనను ప్రోత్సహిస్తుందన్నారు. వాతావరణ మార్పుఅటవీ నిర్మూలనకాలుష్యం, జీవవైవిధ్య నష్టం వంటివి మన భూమాత ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించే విధానాలను రూపొందించడంలో అమలు చేయడంలో ప్రభుత్వాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారి ఉండం బ్రహ్మం, అధికారులు రవికుమార్, కృష్ణ, యూనియన్ నాయకులు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 9న కొత్తగూడెంలో జరిగే ఏఐటిఎఫ్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం(ఏఐటిఎఫ్) నాయకులుఎట్టి నరసింహారావు పిలుపునిచ్చారు. బుధవారం మండలపరిధిలోపని బోడు కొత్తగూడెం గ్రామంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుండి ఆదివాసీలు భారతదేశంలో అణిచివేతకు గురై ,ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు, బహుళ జాతి కంపెనీలకు ఫాసిస్ట్ మతోన్మాద మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని తెలిపారు. నూతన అడవి సంరక్షణ నియమాలతో అడవి నుండి ఆదివాసులను గెంటి వేసే కుట్ర జరుగుతుందని, వీటిని వ్యతిరేకించిన ఆదివాసీ మహిళలను మానభంగాలు, హత్యలు, చిత్రహింసలకు గురి చేస్తున్నారని, పసి పిల్లలు, వృద్ధులని చూడకుండా కిరాతకంగా వ్యవహారిస్తున్నారని అన్నారు. దేశంలో ఒక రకమైన ఎమర్జెన్సీ పాలన నడుస్తుందన్నారు. ఇట్లాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఆదివాసీలందరూ ఐక్యంగా ఉద్యమించాలని, ఆదివాసీల సమస్యలను పరిష్కరించడానికి పోరాటాలు తప్ప మరో మార్గం లేదన్నారు. అందులో భాగంగానే కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు ఆదివాసీ శ్రేణులు తరలిరావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రవి, పాపారావు, సత్యం, లక్ష్మణరావు, వసంతరావు, నరసింహారావు, సాలమ్మ, బాలమ్మ, యశోద, లక్ష్మీనారాయణ, సురేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల జనసభను జయప్రదం చేయండి

**– మాదిగ జే.ఏ.సి. జనరల్ సెక్రటరీ– మోదుగు.జోగారావు**



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)– ఈనెల 7న జరగనున్న మాదిగల జనసభను జయప్రదం చేయాలని మాదిగ జే.ఏ.సి. జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని మేదర్ బస్తీలో మాదిగ జే.ఏ.సి. జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ తో కలిసి మోదుగు.జోగారావు ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు పిడమర్తి.రవి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 7 నుంచి మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా జరుగుతున్న మాదిగల జనసభనిర్వహిణచనున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అధితి గా డా.పిడమర్తి.రవి హాజరుకానున్నట్లు తెలిపారు. మాదిగల జనసభకు జిల్లాలోని మాదిగలు,మాదిగ జే.ఏ.సి.నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, కిషోర్, నరసింహారావు, గోపాల్, పెద్దయ్య, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదములు

**–కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) –తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ స్థానానికి నిలబడిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోలిక బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,నాయకులు సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్వీట్లు పంచుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటు పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ పార్లమెంటు స్థానంలో 3,49,165 ఓట్ల ఆధిక్యంతో అత్యధిక మెజారిటీ సాధించి మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ బలనిరూపణను రుజువు చేసుకోవడం జరిగిందని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అత్యధిక మెజారిటీతో గెలిచిన పోరిక బలరాం నాయక్ కు మండల ప్రజలు, కార్యకర్తల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.



# కొత్తగూడెం ఏరియాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )– కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయ ఆవరణ లో బుధవారం "ప్రపంచ పర్యావరణ దినోత్సవ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జీఎం షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎం మాట్లాడుతూ "నేల పునరుద్ధరణ, ఎడారీకరణను, కరువును తట్టుకునే శక్తి" అనే నినాదం తో ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నమన్నారు. సింగరేణి సంస్థ హరితహారం కార్యక్రమం ద్వారా అనేక మొక్కలను నాటడం జరుగుతుందని తద్వారా వాతావరణ కాలుష్యాని వాతావరణం సమతుల్యానికి తోడ్పాటు కలుగుతుందని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి తమ వ్యక్తిగత కర్తవ్యం గా తప్పక మొక్కలను నాటాలని, నాటిన మొక్కలకు కావాల్సిన పరిరక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందు తరాలు ఈ కాలుష్యం, భూతాపం నుండి ఉపశమనం పొందాలంటే పర్యావరణాన్ని రక్షించాలని తెలియజేశారు. చుక్క. చుక్క కలిస్తే నే సముద్రం ఔతుందని ప్రతిఒక్కరు తమ భాధ్యత గా భావించి పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే మన భావి తరాల వారు క్షేమంగా ఉండగలరని దానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారి కి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను బహూకరించడం జరిగింది. అనంతరం ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ జీఎం ఆఫీసు ఉద్యోగస్తులతో, అదేవిధంగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో సంబంధిత అధికారులు ఆయా గనుల ఉద్యోగస్తులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జీవి కోటిరెడ్డి, ఏజీఎం(ఎఫ్, ఎ) కే. హన సుమలత, పర్సనల్ మేనేజర్ బి.శివ కేశవ రావు, ఏరియా ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహన్, మేనేజర్ క్వాలిటి మదన్ మోహన్, పర్చేస్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ బి. మాధవ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి శ్రీనివాసరావు, గుర్తింపు సంఘం ఏఐటియుసి కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున్ రావు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్ టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఇతర శాఖాధిపతులు, అధికారులు, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## దాట్ల వెంకటేశ్వర్లకు గాయత్రి పరివార్ యుగ నిర్మాణ మిషన్ ఆధ్వర్యంలో జ్ఞాపిక బహుమతి అందజేత.



ఇల్లందుటౌన్,సూర్య (మేజర్న్యూస్)– అఖిల విశ్వ గాయత్రీ పరివార్ యుగ్ నిర్మాణ్ మిషన్ జిల్లా శాఖ ఇల్లందు ఆధ్వర్యంలోబుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిరంతరం పర్యావరణ ప్రాణుల పరిరక్షణ కొరకు మొక్కలు వితరణ చేస్తున్న దాట్ల వెంకటేశ్వర్లు ను ఇల్లందు ఆంబజార్ లోని శివాజీ చౌక్ కూడలిలో ఆంబజార్ వ్యాపారస్తుల సమక్షంలో అఖిల విశ్వ గాయత్రి పరివార్ యుగ్ నిర్మాణ్ మిషన్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ జ్ఞాపికను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పుడమి తల్లికి రక్షణ అని ప్రతివారు తమ పుట్టినరోజు పెండ్లి రోజున ఒక మొక్క నాటి పెంచాలన్నారు. హాజరైన వారందరికీ మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజయ్ శర్మ, గురు కృపా బాలకృష్ణ, జివిఆర్ టైలర్, కోటేశ్వరరావు, వ్యామసాని నవీన్, చారు గుండ్ల రాజేశ్వరరావు, కోట కిరణ్, గాయత్రి పరివార్ కార్యకర్తలు ఆమ్ బజార్ వ్యాపారస్తులు పర్యావరణ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలి

**– పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యత**
**–సింగరేణి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )– జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంధర్భముగా సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించే పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగముగా సింగరేణి ప్రధాన కార్యాలయములో ఎన్విరాన్మెంట్ విభాగము జనరల్ మేనేజర్ జేవిఎల్ గణపతి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి సింగరేణి సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, విశిష్ట అతిధులుగా డైరక్టర్ ఆపరేషన్స్ , పర్సనల్ ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరక్టర్ (ఈ,ఎం) శ్రీ డి.సత్యనారాయణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏటా జూన్ 5న జరుపుకుంటామన్నారు. 1972లో ఐక్యరాజ్యసమితిచే ప్రకటించబడిన ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్త అవగాహనను పెంపొందించడం,పర్యావరణ పరిరక్షణ చర్యలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మానవ ఉనికిని కాపాడటానికి ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను పెంచి పర్యావరణం కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ లో సింగరేణి సంస్థ భారత దేశం లోనే అన్ని కంపనీలకు ఆదర్శం గా ఉందని, ప్రతి అడుగు పచ్చదనం అనే నినాధం తో సింగరేణి సంస్థ అన్ని కాలి ప్రదేశాలలో, ఓబి దంపులపై పెద్ద ఎత్తున మొక్కలను నాటి కాలుష్య నియంత్రణ చర్యలను అమలుపరుస్తుందన్నారు. దీనిలో భాగంగా ఇప్పటి వరకు 5 కోట్ల మొక్కలతో 14,680 హెక్టార్లను ప్లాంటేషన్ కిందకు తీసుకొని రావటం జరిగిందని తెలిపారు. అలాగే గ్రామస్తులకు 2.25 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయటం జరిగిందన్నారు. అనంతరం ఎన్వికే శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణలో వ్యక్తిగత చర్యలు కీలకమైన పాత్ర పోషిస్తాయన్నారు. మొక్కలను నాటి వాటి సంరక్షణ చేపట్టటం, ఇంధనం ఆదా చేయడం, నీటి వృధాని అరికట్టడం, వ్యర్థాలను పునర్వినియోగించటం ద్వారా కర్బన ఉద్గరాల ని కొంత మేర తగ్గించి పర్యావరణాన్ని కాపాడవచ్చు అని అన్నారు. సత్యనారాయణ రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణ లో భాగముగా కర్బన ఉద్గారాలను తగ్గించే ఉద్దేశం తో పురుత్పాదక శక్తి వనరులైన సౌర శక్తి ని ద్వారా విద్యుత్ ఉత్పత్తి కొరకు ఇప్పటి వరకు 234.5 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకొని దాని ద్వారా 1 బిలియన్ యూనిట్ల విద్యుత్ ను గ్రిడ్ కి అనుసంధానం చేశామని దాని ద్వారా 0.31 మిలియన్ టన్నుల గ్రీన్ హౌస్ వాయువులు వెలువడకుండా చేయగలిగామన్నారు. ఫారెస్ట్ ,ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ వారు ఇల్లందు బంగ్లాస్ లో ఏర్పాటు చేసిన మొక్కలను నాటే కార్యక్రమం లో వారు పాల్గొని మొక్కలను నాటారు. సి,ఎండి ఎన్.బలరామ్ ఒక్కరే ఇల్లందు గెస్ట్ హౌస్ ప్రాంగణం లో 235 వివిధ రకాల పండ్ల మొక్కలను ఒక్కరే నాటటం జరిగినది. జీఎం (ఎన్విరాన్మెంట్) జేవిఎల్ గణపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య , ప్రతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ ఆపెక్స్ రాజీవ్ కుమార్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, ఉద్యోగులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్యాన్లు వితరణ చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..



దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు రోగులకు పండ్లు రొట్టెలు పంచని విషయం తెలిసిందే. కాగా రోగులను పరీక్షలు నిర్వహించే గదిలో ఫ్యాన్లు లేకపోవడం చూసి చలించిపోయిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం ఆయన సొంత డబ్బులతో ఫ్యాన్లను ఏర్పాటు చేసి రోగులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించారు. ఈ క్రమంలోనే ప్రజల అవసరాలు తెలుసుకొని సేవలను కొనసాగిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది, రోగులు కృతజ్ఞతలు తెలిపారు.

